
# మిస్టర్ ఉల్లిపాయ



చెవాకా శ్రీనివాస్

"పెళ్ళివారొచ్చే వేళయింది. అమ్మాయి ముస్తాబు పూర్తయిందా?" అంటూ హడావుడి పడిపోతూ ఒకటే హైరానా చేస్తున్నాడు రామసుబ్బయ్య.

"అబ్బా! మీరలా అనవసరంగా కంగారుపడుతూ మమ్మల్ని కంగారుపెడుతూ కంగారు చేయకండి. ఇలా మొదలెట్టగానే అలా పూర్తవ్వడానికి ఇదేమైనా మగవాళ్ళు బట్టలు తొడుక్కోవడం లాంటిదనుకుంటారా ఏంటి!?... అసలే ఆడపిల్లల ముస్తాబు... అందునా పెళ్ళిచూపుల ముస్తాబు" అంటూ లోపల వాళ్ళ పెద్దమ్మాయిని ముస్తాబు చేయడానికి వెళ్ళింది అతని భార్య భారతమ్మ.

రాంసుబ్బయ్య మాత్రం తిన్నది అరగని అజీర్తి రోగిలా లోపలకూ బయటకు అదేపనిగా అటూ ఇటూ తిరుగుతున్నాడు.

రాంసుబ్బయ్య ఓ ప్రభుత్వ కార్యాలయంలో గుమాస్తాగిరి వెలగబెడుతూ ఇద్దరమ్మాయిలకూ ముగ్గురబ్బాయిలకూ తండ్రి అయ్యాడు. అంటే ఇక్కడో పాయింటు. ప్రభుత్వ కార్యాలయంలో గుమాస్తాగా చేయడం మూలాన ఆ ఐదుగురి సంతానానికి తండ్రవ్వలేదండోయ్!

ముస్తాబు చేయడం పూర్తి చేసి లోపల్నుంచి

బయటకొచ్చిన భారతమ్మ అలా అదేపనిగా "అప్ అండ్ డౌన్ సర్వీసు చేస్తున్న భర్తవైపు చిరాగ్గా చూస్తూ అంది" అలా అడక్కపోతే ఓ ఫ్లడ్‌లైట్ తీసుకొచ్చి లోపల బిగించొచ్చు గదా!"

ఆమె మాటలకు అనుకోకుండా అతని కుడి చేతివేలు అతనికున్న ఒక్కగానొక్క ముక్కు మీద వేయబడింది.

"పెళ్ళికి ఫ్లడ్‌లైట్లు, కలర్‌లైట్లు, భజంత్రీలు అరేంజ్ చేయడం ఎరుగుదును కానీ ఇలా పెళ్ళి చూపుల్లో కూడా ఈమధ్య లైట్లు, మైకులు. బేండ్ మేళాలు అరేంజ్ చేస్తున్నారా ఏంటీ కొంప దీసి?!" అడిగాడు రాంసుబ్బయ్య తన కుడిచేతి పొజిషన్ ఏమాత్రం మార్చకుండా ఆశ్చర్యంగా.

"అబ్బా! అది కాదండీ. ముందుగదిలో అమ్మాయిని చూట్టానికొస్తున్న అబ్బాయి కూర్చున్న కళ్ళు జిగేల్‌మనాలంటే మన అమ్మాయిని కూర్చోబెట్టే కుర్చీకెదురుగా ఫ్లడ్‌లైటొకటి ఏర్పాటు చేశామనుకోండి. తాజ్‌మహల్ రంగులో ఉండే మనమ్మాయి అన్నపూర్ణా అట్టా గోధుమపిండి కలర్లో బంగారుఛాయలో తళతళ లాడిపోతుంది. ఈమధ్య కాలంలో కలర్ తక్కువైన అమ్మాయిల పెళ్ళిచూపుల వల్ల ఈ ఫ్లడ్ లైట్ల స్కీమ్ బాగా పాపులర్ అయిపోయిందనుకోండి" చెప్పింది భారతమ్మ.

"ఓర్నీ... కేజీల కేజీల నాలెడ్జు సంపాదిస్తున్నావు కదే జి.కె.లో" అంటూ తలతిప్పి చూశాడు రాంసుబ్బయ్య.

అప్పుడే గేటు తీసుకుని లోపలికడుగుపెడుతున్న పెళ్ళికొడుకు, అతని తల్లిదండ్రులు కనిపించారు.

దాంతో ఇంకా హడావుడిపడిపోతూ "అదే ఫ్లడ్‌లైట్ తెచ్చే టైమేలేదు. ఈ సలహా నిన్నే ఇచ్చుండొచ్చుకదే!" అంటూ కసురుకున్నాడు భార్యను.

"మీరేం అంత బాధపడకండి. మేకప్పుతో మసిపూసిన మారేడుకాయని మెరిసే మామిడి కాయను చేసినట్లు చేశాను" అంది ఆనందంగా భారతమ్మ.

రాంసుబ్బయ్య వచ్చిన ఆ ముగ్గుర్ని ఎంతో సాదరంగా లోపలకి ఆహ్వానించి కుర్చీలు చూపించాడు కూర్చోమంటూ.

ఇంతలో లోపల్నుంచి ఫలహారాలు వచ్చాయి. "తీసుకోండి బావగారూ!" అన్నాడు రాంసుబ్బయ్య అడ్వాన్సయిపోతూ. అందుకు బదులుగా ఆ పెళ్ళికొడుకు తండ్రి అన్నాడిలా "మీరు మరీ ఆశాజీవిలా ఉన్నారే రాంసుబ్బయ్యగారూ! అద్సరే మేం వచ్చింది. ఇది తినడం కోసం కాదు అమ్మాయిని చూట్టం కోసం" అంటూ పెట్టుకోబోతున్న కొడుకు కుడిచేతిలోని పాలకోవాను మరియు భార్య ఎడమచేతిలోని మసాలపకోడీని లాక్కుని ప్లేట్లలో ఉంచేశాడు.

ఇంతలో రానే వచ్చింది రాంసుబ్బయ్య పెద్ద కూతురు పట్టుచీర కట్టుకుని అదేదో ప్రకటనలో విజయశాంతిలా తయారయ్యి.

పెళ్ళికొడుకు కళ్ళార్పకుండా బస్టాపుల్లో బస్సుల్లో ఆడవాళ్ళని కళ్ళార్పకుండా చూసే జులాయిల్లా చూడసాగాడు.

చూపులు కలిసిన శుభవేళా... అన్నట్లు ఆ అమ్మాయి, ఈ అబ్బాయి ఇద్దరూ వ్యక్తిగతంగా ఏవో మాట్లాడుకున్నారు. మనసు విప్పి మాట్లాడుకున్నారు. పెద్దవాళ్ళకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసి గమ్మునగా కూర్చుండి ఊహల్లో పల్లకినెక్కేశారు.

"38 కట్నకానుకలూ, లాంఛనాల గురించి కూడా ఓ సెంటెన్స్ అనుకుంటే బావుంటుంది బావగారూ!" అడిగాడు రాంసుబ్బయ్య, అందుకు బదులుగా తన రెండు చెవులూ మూసుకుంటూ "శివశివా! రామ రామా! బ్రహ్మ బ్రహ్మ! ఎంత వినకూడని మాట విన్నాను దేవుడా! చూడండి సుబ్బయ్యగారు. మా అబ్బాయికి పైసాకట్నం కూడా తీసుకోకూడదని నేను ఒట్టేసుకున్నాను."

ఆ మాటలు విన్న రాంసుబ్బయ్య ఎగిరిన హైజంప్ చేసి "నిజంగా మీ వియ్యమందుకోవడం నేను పూర్వజన్మలో చేసిన పుణ్యఫలం" అంటూ అతని చేతులు పట్టుకుని కృతజ్ఞతలు తెలియజేసుకున్నాడు.

"మరి పెళ్ళి మాత్రం చాలా గ్రాండ్‌గా జరిపించాలండోయ్ సుబ్బయ్యగారూ!" అన్నాడు, పెళ్ళికొడుకు తండ్రి. "అదేం భాగ్యం! తప్పకుండా గ్రాండ్‌గానే చేస్తాం" అన్నాడు రాంసుబ్బయ్య.

"మా తరఫున ఓ రెండు మూడొందలు దాకా రావొచ్చు అతిథులు."

"రెండు మూడొందలు కాకపోతే ఓ రెండువేల మందిని పిలిపించండి. ఎంతైనా నాకు కట్నం ఆదా చేసిన వారు కదా!"

"ఏదో మీ అభిమానం! అన్నట్లు విందు భోజనం అదరాలండోయ్!

"ఎంతమాట! తప్పకుండా అదురుతోంది బెదురుతుంది కూడా" భరోసా ఇచ్చాడు రాంసుబ్బయ్య.

"ఆహా అలాగా! అయితే ఉల్లిపాయలు కూరల్లో బిర్యానీలో తప్పకుండా వాడుతారన్న మాట. నేనే చెబుదామనుకుంటున్నాను..." అంటూ పెళ్ళికొడుకు తండ్రి మాటలు పూర్తి చేయకముందే కళ్ళు తిరిగి కిందపడిపోయాడు రాంసుబ్బయ్య.

దాంతో కంగారుపడిన అతని భార్య భారతమ్మ తన మంగళసూత్రాలు కళ్ళకద్దుకుంటూ గ్లాసులో నీళ్ళు తీసుకొచ్చి భర్త ముఖం మీద చల్లింది. అప్పుడు లేచి కూర్చున్నాడతను పైకి.

"అదేంటండీ విందు భోజనం అదురుతుంది బేదురుతుందీ అంటే కూరల్లో, బిర్యానీలో సాంబారులో, పెరుగుచారులో ఉల్లిపాయలు వాడుతున్నట్లుగా అర్థం. ఏమయినా ఉల్లిపాయలు వాడకపోతే అదసలు విందుభోజనమెలా అవుతుంది?" అన్నాడు ఆశ్చర్యంగా పెళ్ళికొడుకు తండ్రి.

"క్షమించండి. రంగారావుగారూ! అంత గ్రాండ్‌గా పెళ్ళి జరిపించే స్తోమత కాదు నాది" అన్నాడు అతని చేతులు పట్టుకుంటూ రాంసుబ్బయ్య కానీ ఆ రంగారావు అతని చేతులు విదిలించి "ఛీఛీ! అయితే ఈ పెళ్ళి క్యాన్సిల్" అంటూ తన కొడుకునూ, భార్యనూ వెంట బెట్టుకుని వెళ్ళిపోయాడు ఆవేశంగా.

దాంతో పెళ్ళికూతురు, అదే రాంసుబ్బయ్య పెద్దకూతురు ఏడ్చుకుంటూ లోపలికి వెళ్ళిపోయింది. ఓదార్చడానికొచ్చిన తల్లితో తన నిర్ణయం చెప్పేసింది. "పెళ్ళంటూ చేసుకుంటే ఇతన్నే చేసుకుంటా లేకుంటే నన్స్‌లో కలిసిపోతా."

దాంతో భారతమ్మ వచ్చి భర్తను బతిమాలింది. "పోన్లెండి! వాళ్ళు కోరుకున్నట్లే ఉల్లిపాయ సమేత విందుభోజనం పెడదాం. అందుకోసం మన నగానట్రా తాకట్టు పెడదాం ఈ ఇల్లు కూడా అమ్మేద్దాం."

అప్పుడు గయ్‌మని లేచాడు రాంసుబ్బయ్య "తన పెళ్ళి కోసం ఆ పెళ్ళిలోని ఉల్లిపాయ సహిత విందుభోజనం కోసం ఆస్తిపాస్తులన్నీ అమ్మేసుకుంటే మిగతా పిల్లల గతేం కావాలి? ఉల్లిపాయలకి మధ్య తరగతి మానవునికీ నక్కకీ నాగలోకానికీ ఉండే దూరం ఉందే.

మళ్ళీ నవ్వు వినిపించింది అవతలవైపు నుంచి "ఒరి పిచ్చోడా! ఇక్కడ ఇవతల సెల్‌లో మరీ చెప్తుంటే నమ్మలే. నీ కొడుకు గారాల కొడుకు ముద్దుల కొడుకు ఒక్కగానొక్క కొడుకు మా దగ్గరున్నాడు. చూశావా ఎంత తెలివిగా కిడ్నాప్ చేశామో! ఇదిగో నీ కొడుకు మాట్లాడతాడు విను..."

సెల్లో వినిపించింది సన్నాఫ్ కోటేశ్వర్రావ్ స్వరం "డాడీ! నేను నిద్రబోతుంటే వీళ్ళెవరో దొంగలు నన్నెత్తుకొచ్చేశారు. వీళ్ళని చూస్తుంటేనే భయమేస్తోంది. వీళ్ళకెంత డబ్బుకావాలో ఇచ్చేసెయ్. నాకేడుపొస్తోందీ..." అంటూ ఏడుపులంకించుకున్నాడు. దాంతో కోటేశ్వర్రావు క్కూడా ఏడుపొచ్చినంత పనైంది. అందుకే ఏడవటం మొదలెట్టాడు. అతని ఏడుపు విని వైఫాఫ్ కోటేశ్వర్రావ్ శ్రీమతి సుబ్బలక్ష్మి నిద్రలేచి అసలు విషయం కనుక్కుని ఆమె భర్త మాటలు ఎప్పట్లానే అస్సలు నమ్మదు గనుక వెళ్ళి కొడుకు గదిలో చూసొచ్చి అక్కడ కొడుకు లేకపోవడంతో నిజమేనని నమ్మి తాను కూడా ఏడుపులంకించుకుంది.

"ఒరేయ్ పిచ్చోడా! ఆ ఏడుపేంట్రీ...? నీ కొడుకు నీకు దక్కాలంటే వెంటనే..." "చెప్పండి ఎంత డబ్బు కావాలో ఎక్కడకు తెచ్చివ్వాలో చెప్పండి కిడ్నాపర్సార్లూ!" "నీవు నిజంగా పిచ్చోడివేరా! మాకు డబ్బక్కర్లేదు. రెండుబస్తాల ఉల్లిపాయలు ఊరి చివరున్న ఉప్పల్ బస్టాప్ దగ్గరికి తీసుకురా. మావాడొచ్చి వ్యానులో అవి తీసుకుని తిరిగి నీ కొడుకుని నీ దగ్గర దింపుతాడు"

"వామ్మో! రెండు బస్తాల ఉల్లిపాయలే!" అంటూ కరెంట్‌షాక్ కొట్టినోడిలా కళ్ళు గిర్రున తిరిగాయ్ కోటేశ్వర్రావ్‌కు. "కావాలంటే ఎంత డబ్బు కావాలో అడుగు ఇస్తా. అంతేకానీ రెండు బస్తాల ఉల్లిపాయలు మాత్రం తేలేను. అది నాస్తోమతకీ నా శక్తి సామర్థ్యాలకు మించిన విషయం"

"పోనీ ఒక్క బస్తా ఉల్లిపాయలు తీసుకురా. లేకుంటే నీ కొడుకు శవం రేపీపాటికి హుస్సేన్‌సాగర్‌లో తేలుద్ది" అని బెదిరించారు కిడ్నాపర్లు. "ఊహూ! అరబస్తా కూడా తేలేను. వీడు కాకపోతే ఇంకో కొడుకు పుట్టుకొస్తాడు. అంతేకానీ మీరుకోరిన బస్తా ఉల్లిపాయల కోసం నా ఆస్తిపాస్తులన్నీ అమ్మేసుకుంటే తిరిగి సంపాదించగలనా?" అన్నాడు కోటేశ్వర్రావ్.

ఆ మాటలువిన్న అతని భార్య అంది ఏడుస్తూ" ఇదెలా సాధ్యమండీ నాకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించేశారుగా ఒక్కడు చాల్లెమ్మని" అప్పుడు గుర్తొచ్చిందా విషయం అతనికి. "అయితే ఏం చేస్తాం మరో పెళ్ళి చేసుకుంటా వారసుడి కోసం!" అన్నాడు నిట్టూరుస్తూ.

★ ★ ★

## III

శరభానందం భార్యాప్రియుడు! కానీ అతని భార్యకు ఎందరో ప్రియుళ్ళు!! తత్ఫలితమే ఆమెకు 'ఎయిడ్స్' అంటుకుంది.

అదృష్టవశాత్తు ఆ మహమ్మారి రోగం శరభానందానికి అంటుకోలేదు. ఎందుకంటే మరి అతని భార్య అసలు అంటుకోనిస్తే కదా! అతన్ని చూస్తేనే హుస్సేన్‌సాగర్‌లో తేలిన శవాన్ని చూసినట్లు చూస్తుందామె!

లోకజ్ఞానం పెద్దమోతాదులోనే తక్కువైన శరభానందం 'ఎయిడ్స్' అంటే ఏదో బాడీ పెయిన్స్, వైరస్ ఫీవర్స్, కోల్డ్స్, కాఫ్స్ లాంటిదేనని సరిపుచ్చుకున్నాడు. కానీ డాక్టర్లు "నీ భార్య ఆమె ప్రియుళ్ళకికవుండదు. కేవలం కొన్ని రోజుల్లోనే ఆమె మరణించవచ్చు"అని చెప్పినప్పుడు మాత్రం సరిపుచ్చుకోలేకపోయాడు. భోరున ఏడ్చాడు. అలా ఏడుస్తున్న భర్తని చూస్తూ అడిగింది "ఏమండీ నేను త్వరలోనే చనిపోతాను కదా! అయితే నా చిరకాల కోరికొకటి తీర్చరూ?"

"చెప్పు... ఏం చేయమన్నా చేస్తాను నీ కోసం" అడిగాడు శరభానంద్ ఆవేశంగా. "నాకూ... నాకూ... సాంబారుతో... ఉడికిన ఉల్లిపాయలేసిన సాంబారుతో భోంచేయాలనుందండీ" అడిగిందామె ఎంతో ఆశగా!

అంతే! శరభానంద్ ఆలోచించీ ఆలోచించీ ఓ నిర్ణయానికొచ్చాడు. చావుకు దగ్గర్లోనే వున్న తన బార్య చిరకాలవాంఛ తీర్చడం తన కనీస ధర్మంగా బావించి టార్చిలైటు, ఐరన్‌రాడ్డు తీసుకుని అర్థరాత్రి 'బ్యాంకు' వీధివైపు నడిచాడు.

'బ్యాంకు' వీధిరాగానే బ్యాంకును దాటుకుని అక్కడున్న "పుల్లారావు ఉల్లిపాయల షాపు" దగ్గర ఆగాడు. చుట్టూతా చూసి ఎవరూ తనని చూడట్లేదని నిర్థారించుకుని తను తీసుకొచ్చిన రాడ్‌తో షాపు షెట్టర్ తెరుద్దామని ప్రయత్నించబోయి అప్పుడు చూశాడు దానికి ఆల్రెడీ తాళం పగలకొట్టేవుందని! అలా షెట్టర్ తెరుచుకుని లోపలికడుగు పెట్టాడు. ఆ ఉల్లిపాయల షాపు మొత్తం ఖాళీగా ఉంది. అక్కడ్నుంచి లోపలకు ఆ షాపు ఓనర్ పుల్లారావు నివసించే ఇంటిలోకి వెళ్ళాడు. హతాశుడయ్యాడు! పుల్లారావు, అతని భార్యాపిల్లలు అందరూ రక్తపు మడుగులో ఉన్నారు. భయపడిపోయిన శరభానందం భయంగా వెనుదిరగబోతుంటే అక్కడ మూలన ఒక్కటంటే ఒక్కటి ఉల్లిపాయ దొరికింది. అదే అదృష్టంగా భావించి అది తీసుకొని బయటకురాగానే... ఎదురుగా పోలీసులు.

వెంటనే అతన్ని అరెస్టు చేయడం, కోర్టుకు అప్పజెప్పడం, విచారణ అనంతరం జడ్జి "ఒక్క ఉల్లిపాయ కోసం అరడజను మందిని హత్య చేసిన శరబానందంకు ప్రాణం పోయేంతవరకూ ఉరి తీయాల్సిందిగా ఉరిశిక్ష విధించడమైనది" అంటూ శరభానందంకు అంతపెద్ద శిక్ష విధించారు.

"ఆ హత్యలు చేసింది నేను కాదు దేవుడా!" అని శరభానందం అరవాలనుకున్నాడు. కానీ అరవలేదుకానీ అన్ని ఫార్మలిటీసు పూర్తయ్యాక ఉరికంబం మీద ఎక్కించడానికి ముందు జైలు అధికారులు అడిగారు "నీ చివరి కోరిక ఏంటి?" అప్పుడు చెప్పాడు శరభానందం "ఉల్లిపాయ దోశ తినాలనుంది".

దాంతో షాక్ తిన్నారు జైలు అధికారులు. జైలుకు కేటాయించిన వార్షిక బడ్జెట్ ఖర్చుచేసినా అతని చివరి కోరిక తీర్చలేమని అర్థం చేసుకుని వెంటనే గవర్నర్‌ను కలసి సమస్యని విన్నవించారు. అప్పుడు గవర్నర్ ఇలా సెలవిచ్చారు" అయితే ఉల్లిపాయల ధర తగ్గేవరకూ అతని ఉరి శిక్షను తాత్కాలికంగా ఆపండి" అంటూ!

దాంతో జైలు అధికారులు శరభానందాన్ని ఎంతగానో అభినందిచారు "నీవు అజేయుడవయ్యా! ఎందుకంటే ఉల్లిపాయల ధర తగ్గనూ తగ్గదు. నీ ఉరిశిక్ష అమలు జరగనూ జరగదు" అంటూ!

★ ★ ★

అది కథా సామ్రాట్ కాకరకాయల కాకారావ్ గార్కి ప్రభుత్వం తరఫున జరుగుతున్న సన్మాన సభ!

"ఇప్పుడు కథా సామ్రాట్‌కి మన మంత్రివర్యులు 'శ్రమదానం'గారు సన్మానం చేస్తారు" అన్నాడు ఆర్గనైజర్. వెంటనే మంత్రి 'శ్రమదానం'గారు శాలువా పుచ్చుకుని కథా సామ్రాట్ దగ్గర కెళ్ళకుండా అలవాటు ప్రకారం మైకు దగ్గరకు వెళ్ళి "ష్...ష్...ష్... మరి ఇలాంటి అవకాశం అదే కథలకేనట్టు, మెట్టు సామ్రాట్టు అయిన కాకరకాయల కాకారావ్‌గారికి న తస్సాదియ్యా అవమానం... ఛీఛీ సన్మానం చేసే అదృష్టం నాకు దొరకడం నిజంగా నా దురదృష్టం... మళ్ళీ ఛీఛీ... నా అదృష్టం! షుగర్ రోగం ఉన్న వాళ్ళు కాకరకాయలే తినక్కర్లేదు మన కాకరకాయల కాకారావ్‌గారి కథలు చదివినాచాలు!" అంటూ మంత్రి శ్రమదానం తన ఉపన్యాసం ముగించి ఆ కథా సామ్రాట్‌కు సన్మానం చేయడానికి ఆయన దగ్గరకెళ్తే వెంటనే ఆ కథా సామ్రాట్ మైకు ముందుకెళ్ళి మైకులో ఇలా మనవి చేశారు "నా కథలకూ నాకూ ఎన్నో సన్మానాలు జరిగాయి. ఇప్పుడు ప్రభుత్వం వారు నాకు ప్రత్యేకంగా సన్మానం చేయక్కర్లేదు కానీ... నాదో చిన్న విన్నపం... మండుతున్న ఉల్లిపాయల ధరను చల్లారిస్తే అంతేచాలు. అప్పుడెంచగ్గా రోజూ కూరల్లో ఉల్లిపాయలేసుకుని మాకడుపులకు మేం చేసుకుంటాం సన్మానం!".

అప్పుడు మంత్రి శ్రమదానం ఆ శాలువాను, దండనూ తన మెడలోనే వేసుకుంటూ మైకు ముందుకొచ్చి చెప్పారు" ఆ ఒక్కటీ అడక్కు!"

★ ★ ★

### ముక్తాయింపు

ఉల్లిపాయ కోస్తుంటే కన్నీరు కారేది ఒకప్పుడు. కానీ ఇప్పుడు దీని ధర వింటుంటూనే కారుతున్నాయి కన్నీళ్ళు భోరున!

కావున అంగారక గ్రహం మీదకు పంపిన పాత్‌ఫైండర్ లాగే 'ఆనియన్ కాస్ట్ ఫైండర్' (ఉల్లి ధర కనుగొనేది) అనే రాకెట్టును పైకి పంపి ఆకాశాన్ని తాకుతున్న దీని ధరను కిందికి దింపే ప్రయత్నం చేయమని ఎందరో ఉలుకూ పలుకూ లేకుండా ఉన్న ఉల్లి అభిమానుల తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి!

ఉల్లిచేసే మేలు తల్లి కూడా చేయదు అంటారు. కానీ ఈ 'ఉల్లిపాయ' కథకు ఐడియా ఇచ్చి మేలు చేసిన నా తల్లికే ఇది అంకితం!

★

పనివాణ్ణి మెచ్చుకుంటూ అన్నాడు గోపాలం.

"చెప్పిన పని చెప్పినట్టు చేస్తున్నావురా రంగా'.

నీ చక్కని పనితనానికి నిజంగా సిల్వర్ మెడలో గోల్డెన్ మెడలో ఇవ్వాల్సిందేరా?

"ఏ మెడలూ వొద్దు దొరా మీ కాల్మొక్కుతా."

"నా మెడ నాకుండనీయండి" అంటూ వేడుకున్నాడు.

— చందూ వంశీ, నంద్యాల.